# లేస్ నుంచి బహుమతులు

హైదరాబాద్, అక్టోబర్ 29:- చిరుతిండ్లను ఉత్పత్తి చేసే లేస్ కంపెనీ త్వరలో మరిన్ని రకాల చిప్స్ తయారు చేసి మార్కెట్లోకి విడుదల చేయనున్నది. ఇండియాలో ఈ మార్కెట్ మంచి వృద్ధి సాధించింది. వినియోగదారులను ఆకట్టుకునేందుకు లేస్ త్వరలో చిప్స్‌లో మరికొన్ని ఉత్పత్తులను విడుదల చేయనున్నది. అందరికీ నచ్చిన రుచికరమైన చిప్స్‌ను అందించిన వారికి కంపెనీ రూ.50లక్షల నగదు బహుమతిగా ఇవ్వనున్నది. దీనితో పాటు మార్కెట్లోకి విడుదలయ్యే ఉత్పత్తి అమ్మకాలలో ఒక్క శాతం వాటాను కూడా అందచేయనున్నట్లు కంపెనీ మార్కెటింగ్ డైరెక్టర్ దీపికా వారియర్ తెలిపారు. ఈ లేస్ కంపెనీ ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్‌గా బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ నటిస్తున్నారు. ఇటీవల కంపెనీ రూపొందించిన ఉత్పత్తులను ఆయన చేతుల మీదుగా మార్కెట్లోకి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఈ రుచిల పోటీలో పాల్గొనేందుకు అందరు ఆసక్తిని కనబరుస్తున్నారని ఆయన వివరించారు. ఈ పోటీ రసవత్తరంగా జరుగుతుందని సైఫ్ అలీఖాన్ తెలిపారు. దీనిపై నాకు ఇష్టం ఏర్పడిందని, నేను కూడా లేస్ చిప్స్ వాడుతున్నానని చెప్పారు.